RNI-TELTEL/2017/72695

7 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :214

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## గ్రామాలకు వెళ్లి.. ఎన్నికల ప్రచారాన్ని స్టార్ట్ చేయండి

- కేసీఆర్ కు నేనిచ్చే సందేశం ఇదే: జేపీ నడ్డా
- ఘట్ కేసర్ లో బీజేపీ రాష్ట్ర మండలి సమావేశం
- హాజరైన జేపీ నడ్డా
- కాంగ్రెస్ వల్లే ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయన్న నడ్డా
- నాడు టీఆర్ఎస్ కూడా ఆ విధంగా పుట్టిందేనని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పార్టీ ముఖ్యనేతలు గ్రామా లకు వెళ్లి ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపునిచ్చారు. ఇవాళ ఘట్ కేసర్ లో జరిగిన స్టేట్ కౌన్సిల్ సమావే శానికి ఆయన ముఖ్య? అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోదీ నేతృత్వంలో దేశం అగ్రగామిగా నిలుస్తుందని చెప్పారు. దేశ వ్యాప్తంగా 80 కోట్ల మందికి గరీబ్ కల్యాణ్ యోజన కింద ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇందులో తెలంగాణకు చెందిన రెండు కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారన్నారు. ఐఎంఎఫ్? నివేదిక ప్రకారం భారత్ లో 13 కోట్ల మంది పేదరికాన్ని జయించారని వివరిం చారు. ఎన్నో ఏళ్లుగా దేశాన్నిపాలించిన కాంగ్రెస్ పార్టీతో అది సాధ్యం కాదేలని అన్నారు. ప్రధాని అవాస్ యోజన కింద దేశంలో నాలుగు కోట్ల ఇండ్లను కేంద్రం నిర్మించిం దని చెప్పారు. కేసీఆర్ తెలంగాణలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించిందా..? అని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ గెలవాలి .. దాంతో పాటు మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి తేవాలని ఆయన సూచించారు. రెండు రోజుల వ్యవధిలో 20 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కారు వస్తే అభివృద్ధి కూడా వేగవంతంగా సాగుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ పార్టీలని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ను గద్దె దించడం ద్వారానే అవినీతికి అడ్డుకట్ట వేయొచ్చని పేర్కొన్నారు.

## 8 లేదా 10న ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్

- ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు నవంబర్‌లోనే.. మరో రెండుమూడు రోజుల్లో షెడ్యూల్!
- తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మిజోరంలో జరగనున్న ఎన్నికలు
- 8-10 మధ్య షెడ్యూల్ వచ్చే చాన్స్
- ఒక్క విడతలోనే రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరం, తెలంగాణ ఎన్నికలు
- చత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో ఎన్నికలు
- డిసెంబరు 10-15 మధ్య ఓట్ల లెక్కింపు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశంలో ఇప్పటికే రాజకీయ వాతావరణం వేడెక్కింది. కేంద్రంలోని అధికార బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని అప్పుడే మొదలుపెట్టేసింది. ప్రధాని నరేంద్రమోదీ ఇప్పటికే పర్యటనలతో బిజీగా ఉన్నారు. ఇక తెలంగాణలో బీఆర్ఎస్ రోజుకో కార్యక్రమంతో ప్రజల్లోనే ఉంటోంది. కాంగ్రెస్ కూడా అదే పనిలో ఉన్నప్పటికీ ఇంకా జోరందుకోలేదు. ఈ ఏడాది రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరంలో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

వివరాలు 2లో..

## రానున్న రెండేళ్లలో వామపక్ష తీవ్రవాదం అన్నది లేకుండా చేస్తాం

- వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా పరిస్థితులపై సమీక్ష
- నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో హింస, మరణాలు తగ్గినట్లు వెల్లడి
- నక్సలిజం మానవాళికి శాపమన్న కేంద్ర హెూంమంత్రి

వివరాలు 2లో..



## ఎన్నికల హామీల్లాగే చేసిన ప్రమాణాలనూ మర్చిపోయారా?

### మోదీకి ప్రియాంకా గాంధీ సూటి ప్రశ్న

- రాహుల్ గాంధీ రావణుడంటూ బీజేపీ ట్వీట్ పై తీవ్రంగా మండిపడ్డ ప్రియాంక
- రాజకీయాలను ఇంకెంత దిగజార్చుతారంటూ నిలదీసిన కాంగ్రెస్ లీడర్
- బీజేపీ ట్వీట్ సిగ్గుచేటంటూ వ్యాఖ్యానించిన కేసీ వేణుగోపాల్

వివరాలు 2లో..



## టీచర్ల బదిలీలపై అక్టోబర్ 19వరకు హైకోర్టు స్టే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో టీచర్ల బదిలీలకు మళ్లీ బ్రేక్ పడింది. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల బదిలీలను అక్టోబర్ 19 వరకు హైకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతుల తర్వాతే బదిలీలు చేయాలని రంగారెడ్డి

వివరాలు 2లో..

## పసుపుబోర్డు ఎక్కడ పెట్టాలో మాకు తెలుసు

### పసుపుబోర్డు ఎక్కడ పెట్టాలో మాకు తెలుసు

### రేవంత్.. అదంతా నీకెందుకయ్యా

### పసుపు పంట నాశనం చేసిందే మీ పార్టీ

### కేసీఆర్ ప్రకటించే మ్యానిఫెస్టో చించేస్తా

### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పసుపు బోర్డును ఎక్కడ ఏర్పాటు చేయాలో తమకు తెలుసునని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఇవాళ ఘట్ కేసర్ లో జరుగుతున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. పసుపు బోర్డుపై రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మంత్రిగా పనిచేయలేదని, ఆయన జీవితంలో మంత్రి కాలేరని ఎద్దేవా

వివరాలు 2లో..

## సచివాలయంలోకి అనుమతి లేదని అడ్డుకున్నారు

### బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం

### వివిధ శాఖలకు సంబంధించి పనులపై తాను వస్తే అడ్డుకున్నారన్న సీతక్క

### సచివాలయం బీఆర్ఎస్ నేతలకేనా? అని ప్రశ్న

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నియోజకవర్గ పనుల కోసం తాను సచివాలయానికి వెళ్తుంటే అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సచివాలయం ప్రధాన ద్వారం ముందు సీతక్కకు చేదు అనుభవం ఎదురైంది. సచివాలయంలోకి అనుమతి లేదని చెప్పడంతో ఆమె కారు దిగి నడుచుకుంటూ లోనికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తోందన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పనులపై తాను సచివాలయానికి వచ్చానని, లోపలికి వెళ్తుంటే పోలీసులు తనను అడ్డుకున్నారన్నారు. సచివాలయ నిర్మాణాన్ని ఈ ప్రభుత్వం ఎంతో గొప్పగా చూపిస్తోందని, కానీ ప్రతిపక్ష ఎమ్మెల్యేలను లోనికి ఎందుకు అనుమతించడంలేదని ప్రశ్నించారు. ఇది చాలా అవమానమని, తాను రచ్చ చేయాలి అనుకుంటే చేయగలను.. కానీ ప్రజా సమస్యలపై ఇక్కడకు వచ్చానన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల మధ్యకు వచ్చేది

వివరాలు 2లో..



## వివేక్ రామస్వామి కాన్వాయ్‌పై దాడికి యత్నం, కారును ఢీకొట్టిన దుండగులు

### ఉక్రెయిన్‌కు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తానని ఇటీవల ప్రకటించిన వివేక్ రామస్వామి

### వివేక్ రామస్వామికి వ్యతిరేకంగా ఉక్రెయిన్ మద్దతుదారుల నిరసన

### అయోవాలోని గ్రిన్నెల్‌లో కాన్వాయ్‌లోని ఎస్‌యూవీని ఢీకొట్టిన దుండగులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అమెరి కా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్య ర్థిత్వ పోటీదారు వివేకా రామస్వామి కాన్వా య్‌పై కొంద రు దుండ గులు దాడికి యత్నిం చారు. ఉక్రె యిన్‌పై ఆయన వ్యాఖ్యలకు నిరసనగా అయోవా లోని గ్రిన్నెల్ లో ఈ దాడి జరిగింది. అయితే ఉద్దేశ్యపూర్వకంగా

వివరాలు 2లో..



## కాంగ్రెస్ వృద్ధ నేతలను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైంది

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ బీఆర్ఎస్ జెండానే ఎగురుతుందన్నారు మంత్రి జగదీష్ రెడ్డి. పనిచేసే వారికి పట్టం కట్టాలి.. వృద్ధులను పక్కకు పెట్టాలన్నారు. కాంగ్రెస్ వృద్ధ నాయకులను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందన్నారు. 24 గంటలు కరెంటు ఇస్తున్న

వివరాలు 2లో..



## కేసీ వేణుగోపాల్‌తో కమ్మనేతల భేటీ..

### 10 నుంచి 12 సీట్లు కేటాయించాలని డిమాండ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి టికెట్ల ఇష్యూ ఇంకా ఓ కొలిక్కి రావడం లేదు. అభ్యర్థుల జాబితాపై స్క్రీనింగ్ కమిటీ ఇచ్చిన జాబితా ఆ పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ వరకు చేరింది. అయినా.. ఇంకా టికెట్ల పంచాయతీ కొలిక్కి రాకపోగా రోజుకో కొత్త డిమాండ్ కాంగ్రెస్ పార్టీలో ఆసక్తిగా మారుతోంది. ఓ వైపు తమకు తగినన్ని టికెట్లు ఇవ్వా ల్సిందే అని బీసీ నేతలు పట్టుబ డుతున్న వేళ.. కమ్మ నేతలూ

వివరాలు 2లో..



# రానున్న రెండేళ్లలో వామపక్ష తీవ్రవాదం అన్నది లేకుండా చేస్తాం

ఈ రోజు ఢిల్లీలో హోంశాఖ మంత్రి అమిత్ షా వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో గత ఏడాదిలో హింస, మరణాలు తగ్గినట్లు చెప్పారు. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే 2022లో ఈ రకమైన కేసులు తక్కువగా నమోదయ్యాయన్నారు. నక్సలిజం మానవాళికి శాపమని, అందుకే దానిని అన్ని రూపాల్లోనూ నిర్మూలించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రానున్న రెండేళ్లలో వామపక్ష తీవ్రవాదం లేకుండా చేస్తామని ఆయన అన్నారు.

వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సదస్సులో అంతకుముందు ఏపీ సీఎం జగన్ మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదం సమస్యపై ఏపీ పోరాడుతోందన్నారు. ఈ ప్రాంతాల్లో జాతీయ విధానం, తీసుకున్న చర్యలు, అభివృద్ధి, స్థానిక ప్రజల హక్కుల పరిరక్షణ వంటి బహుముఖ విధానం-సానుకూల ఫలితాలను అందించిందన్నారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మద్దతుతో ఏపీలో వామపక్ష తీవ్రవాద సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అనుసరించిన వ్యూహాల వల్ల ఏపీలో వామపక్ష తీవ్రవాద హింసాత్మక ఘటనలు గణనీయంగా తగ్గాయన్నారు. తొలుత ఐదు జిల్లాలకు విస్తరించిన కార్యకలాపాలు ఇప్పుడు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు మాత్రమే పరిమితమైనట్లు తెలిపారు. ప్రభుత్వ చర్యల కారణంగా వామపక్ష తీవ్రవాద బలం 2019 నుంచి 2023 నాటికి 150 నుంచి 50కి తగ్గిందన్నారు.

## కాంగ్రెస్ వృద్ధ నేతలను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైంది

- మొదటి పేజి తరువాయి

ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కుతుందన్నారు. ప్రజలని మోసగించడానికి ప్రతిపక్ష నాయకులు వస్తున్నారని, వాళ్లకి సరైన రీతిలో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. దేశానికే అన్నం పెడుతున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందని, అది కూడా సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం ఎగుమతిలో అగ్రగామిగా నిలిచిందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి, కోమటిరెడ్డి వంటి కాంగ్రెస్? సీనియర్లు ఎంతమంది వచ్చినా బీఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి మేళ్లచెరువు శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంతో పాటు బుగ్గ మాదారంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికల ప్రచారరథం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## టీచర్ల బదిలీలపై అక్టోబర్ 19వరకు హైకోర్టు స్టే

- మొదటి పేజి తరువాయి

జిల్లా టీచర్ల తరపున దాఖలైన పిటిషన్ ను శుక్రవారం(అక్టోబర్ 06) జస్టిస్ జువ్వాడి శ్రీదేవి బెంచ్ విచారణ చేసింది. ఈ క్రమంలో పిటిషనర్ల తరపున న్యాయవాది బాలకిషన్ రావు వాదనలు వినిపించారు. వాదనలు విన్న జస్టిస్ జువ్వాడి శ్రీదేవి.. టిచర్ల బదిలీ అక్టోబర్ 19 వరకు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం..




**ఖానాపురంలో 13 లక్షల రూపాయలతో నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన..**

**కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..**

గ్రామాల అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో సిడిఎఫ్ నిధులు ద్వారా మంజూరైన పది లక్షల రూపాయలతో, ఆరవ వార్డులో ఎంపీటీసీ నిధులు 3 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దామన్నారు. అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం తో పాటు, నూతన డ్రైనేజీ నిర్మాణాలకు, గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి భవనాలకు స్థానిక ప్రజా ప్రతినిధులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసామన్నారు. నూతనంగా ఏర్పడిన అనంతగిరి మండలానికి ప్రత్యేక చొరవ చూపించి మండలాన్ని అన్ని రంగాలలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. భవిష్యత్తులో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కంటూ వెంకటేశ్వరరావు ఇంటికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వయంగా వెళ్లి, పూరి గుడిసెలో ఉంటున్న వారిని పలకరించారు. స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావును పిలిచి గృహలక్ష్మి దరఖాస్తుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా గృహలక్ష్మి మంజూరు అయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, ఎం పి ఓ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్
ఏ ఈ హర్ష,సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కొండపల్లి రాణి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి సంతోష్ ,మాజీ సర్పంచ్ లుగింజుపల్లి రఘు, గాదే వెంకన్న, మాజీ ఎంపీటీసీ సోమపంగు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అక్షయ్ తేజ, ఆరవ వార్డు మెంబర్ గోవింద లింగయ్య, నాయకులు వెంపటి మధు,అనంతరపు బ్రహ్మం, సోమపంగు ప్రభాకర్, కొలిచలం వీరబాబు, మీసాల రమేష్, పూలదాసు రామయ్య,ఆలేటి సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# వేతనం పెరిగేదాకా సమ్మె కొనసాగిస్తాం . సిఐటియు






ఆశా వర్కర్ల 11వ రోజు సమ్మెలో భాగంగా కోదాడ సిఐటియు కార్యాలయం నుండి జాతీయ రహదారి మీదుగా రంగా థియేటర్ చౌరస్తా వరకు నియోజకవర్గం ఆశ వర్కర్లు ర్యాలీ తీసి అనంతరం రాస్తారోకో చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమ్మెను ముఖ్యమంత్రి హామీ ఇచ్చే అంతవరకు ఈ సమ్మె కొనసాగిస్తామని ఆశ వర్కర్లు పట్టుదలతో చైతన్యంతో కనీస వేతనం 21000 వచ్చేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని గంటాపదంగా తెలియజేస్తున్నారని వారు అన్నారు. ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ గుర్తింపు కార్డు అర్హులైన ఆశలను ఏఎన్ఎ గుర్తించాలని పిక్షుడు వేతనం ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు అన్నారు ప్రభుత్వం హామీ ఇచ్చేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో ఈ సమ్మె పెద్ద ఎత్తున రోజురోజుకు ఉధృతం చేస్తామని ఎవరికీ భయపడే లేదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సుశీల, వాణి ముత్యాల రాణి, నాగమణి ,లింగమ్మ ,పద్మ, శైలజ ,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## 8 లేదా 10న ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్

- మొదటి పేజి తరువాయి

ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను ఈ నెల 8-10 మధ్య ఎన్నికల కమిషన్ ప్రకటించే అవకాశం ఉందని ఈసీ వర్గాలకు ఉటంకిస్తూ 'ఇండియా టుడే' పేర్కొంది. నవంబరు రెండో వారంలో కానీ, లేదంటే డిసెంబరు మొదటి వారంలో కానీ పోలింగ్ జరగొచ్చని పేర్కొంది. 2018 ఎన్నికల్లానే రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరం, తెలంగాణలో
ఒక విడతలోనే ఎన్నికలు పూర్తి చేయాలని ఈసీ నిర్ణయించినట్టు సమాచారం. అలాగే, గతంలో నిర్వహించినట్టుగానే చత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అయితే, ఎన్నికల తేదీలు మాత్రం వేర్వేరుగా ఉండనున్నాయి. ఓట్ల లెక్కింపు డిసెంబరు 10-15 మధ్య ఉండే అవకాశం ఉంది. తెలంగాణలో కేసీఆర్ సారథ్యంలోని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధికారంలో ఉండ గా, మధ్యప్రదేశ్‌లో బీజేపీ, చత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి.

## వివేక్ రామస్వామి కాన్వాయ్‌పై దాడికి యత్నం, కారును ఢీకొట్టిన దుండగులు

- మొదటి పేజి తరువాయి

దాడి జరిగిందనడానికి ఎలాం టి ఆధారాలు లభించలేదని పోలీసులు చెబుతున్నారు.తన కాన్వాయ్‌పై దాడి జరిగినట్లు వివేకా రామస్వామి సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఇద్దరు నిరసనకారులు తనతో వాగ్వాదానికి దిగారని, వారికి తాను చాలా ఓపికగా సమాధానాలు చెప్పానని, కానీ వారిద్దరు తమ బ్లూ కలర్ హోండా సివిక్ కారుతో తన కాన్వాయ్‌లోని ఎస్‌యూవీని ఢీకొట్టారని తెలిపారు. ఆ తర్వాత వారు తమ సిబ్బందికి అసభ్యకర సంజ్ఞలు చేశారన్నారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తమ అభిప్రాయాలు తెలిపే హక్కు ఉందని, కానీ ఇలా దాడి సరైన విధానం కాదన్నారు. వివేకా రామస్వామి నిరసనకారులతో మాట్లాడుతున్న వీడియోను పోస్ట్ చేశారు. ఇలాంటి దాడులతో తనను అడ్డుకోలేరని, తన వైఖరిలో ఎలాంటి మార్పు లేదని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. కాగా, తాను అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే ఉక్రెయిన్‌కు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తానని వివేక్ రామస్వామి ఇటీవల ప్రకటించారు. దీంతో ఉక్రెయిన్ మద్దతుదారులు ఆయనకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

## ఎన్నికల హామీల్లాగే చేసిన ప్రమాణాలనూ మర్చిపోయారా?

:రాహుల్ గాంధీ రావణుడంటూ బీజేపీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ నుంచి చేసిన పోస్టుపై ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయాలను ఇంకెంత దిగజార్చాలని అనుకుంటున్నారంటూ ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలను ఆమె ప్రశ్నించారు. ఈమేరకు శుక్రవారం ప్రియాంక గాంధీ ట్వీట్ చేశారు. 'గౌరవనీయులైన నరేంద్ర మోదీజీ, జేపీ నడ్డా గారూ.. ఇప్పటికే దిగజారిన రాజకీయాలను మీరు ఇంకెంత దిగజార్చాలని అనుకుంటున్నారు? బీజేపీ అధికారిక ట్విట్టర్ నుంచి రాహుల్ ను కించపరుస్తూ చేసిన పోస్టును మీరు సమర్థిస్తున్నారా? నిజాయతీ, బాధ్యత గల రాజకీయాలు చేస్తామంటూ ఇటీవల ప్రమాణం చేశారు గుర్తుందా? లేక ఎన్నికల హామీల్లాగే చేసిన ప్రమాణాలను కూడా మర్చిపోతున్నారా?' అంటూ ప్రియాంక గాంధీ ట్వీట్ చేశారు.
ఈ విషయంపై కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ స్పందిస్తూ.. బీజేపీ నేతల తీరు సిగ్గుచేటు. రాహుల్ గాంధీని రావణుడిలా చూపించడం ఆ పార్టీ నేతల స్థాయిని చాటిచెబుతోందని మండిపడ్డారు. రాహుల్ ను అంతం చేయడమే వారి లక్ష్యమని తెలిసిపోతూనే ఉందని ఆరోపించారు. రాహుల్ తన నాయనమ్మను, తన తండ్రిని కోల్పోయారు.. ఇప్పుడు తనకూ సెక్యూరిటీ తగ్గించారు అని కేసీ వేణుగోపాల్ ట్వీట్ చేశారు.

## పసుపుబోర్డు ఎక్కడ పెట్టాలో మాకు తెలుసు

- మొదటి పేజి తరువాయి

చేశారు. పసుపు బోర్డు కోసం రేవంత్ రెడ్డి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పసుపు పంటను నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అంటూ ధ్వజమెత్తారు. చెరుకును కనుమరుగు చేసింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. కొడంగల్ లో తంతే మల్కాజ్ గిరిలో పడ్డ రేవంత్ తమకు చెప్పడమేమిటని ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ మత్తు పదార్థాలు వాడటం మానుకోవాలన్నారు. కేసీఆర్ ఫ్యామిలీతో తెలంగాణకు నయాపైసా మేలుజరగదని చెప్పారు. కేంద్రం నిధులతోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని వివరించారు. ఇప్పటికీ రెండు సార్లు మ్యానిఫెస్టో ప్రకటించిన బీఆర్ఎస్ వాటిని నెరవేర్చలేదని, మళ్లీ కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రకటిస్తే దానిని తాను చించేస్తానని, మీరు కూడా చించేయాలంటూ నాయకులకు పిలుపునిచ్చారు.

## సచివాలయంలోకి అనుమతి లేదని అడ్డుకున్నారు

- మొదటి పేజి తరువాయి

ఉండదని, పైగా వచ్చే వాళ్లను అడ్డుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కుతున్నారన్నారు. సచివాలయం కేవలం బీఆర్ఎస్ నేతలకేనా? అని నిలదీశారు. ప్రతిపక్షాలు, ప్రశ్నించే గొంతుకలు రావొద్దని సచివాలయం ముందు బోర్డ్ పెట్టండి అని చురక అంటించారు. హోంమంత్రిగా ఉండి గన్‌మెన్లను కొట్టడం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ విషయమై పోలీసులకు పౌరుషం రావాలని, హోంమంత్రి వెంటనే సంబంధిత గన్‌మెన్‌కు క్షమాపణ చెప్పాలని సీతక్క డిమాండ్ చేశారు.

## కేసీ వేణుగోపాల్‌తో కమ్మనేతల భేటీ.. 10 నుంచి 12 సీట్లు కేటాయించాలని డిమాండ్

- మొదటి పేజి తరువాయి

తమకు 10 నుంచి 12 టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. శుక్రవారం (అక్టోబర్? 6న) రేణుకా చౌదరి నేతృత్వంలో కమ్మ నేతలు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిశారు. తమ సామాజిక వర్గానికి సరైన ప్రాతినిధ్యం లేదన్న ఉద్దేశంతో కమ్మ వేదిక తరపున తమ వినతిని కాంగ్రెస్? అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి. చాలా ఓపికగా తమ ఆవేదనను విన్నారని చెప్పారు. ఆయనకు అన్ని సామాజిక వర్గాల గురించి లోతైన అవగాహన ఉందన్నారు. సామాజిక వర్గాలకు కేవలం ఓటు అధికారం మాత్రమే కాదు.. వారికి సీట్లు కూడా ఇవ్వాలి కాదా అని ప్రశ్నించారు రేణుకా చౌదరి. పరిశ్రమలు, సినిమా, మీడియా రంగాల్లో ఉన్న కమ్మ వారికి రాజకీయాల్లో కూడా తగిన ప్రాతినిధ్యం ఉండాలన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

### ఆకస్మిక తనిఖీ చేసిన తొర్రూర్ డీఎస్పీ వెంకటేశ్వర బాబు



**శుభ తెలంగాణ :**పెద్దవంగర పోలీస్ స్టేషన్ ను శుక్రవారం రోజున తొర్రూర్ డీఎస్పీ వెంకటేశ్వర బాబు తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పలు స్టేషన్ రికార్డులు మరియు క్రైమ్ రికార్డ్స్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ,సిబ్బంది పనితీరు, విధులు పరిశీలించారు.భాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.వచ్చే ఎలక్షన్లలో ప్రత్యేక నిఘా పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు.

## సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంబించిన ప్రభుత్వ విప్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసిన ప్రభుత్వ విప్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పథకంతో ఎంతోమంది పేద పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించి వారి భవితవ్యానికి నాంది పలికిన వారు అవుతరన్నారు.జీవితంలో ఉన్నత స్థాయికి చేరాయాలంటే ప్రతి విద్యార్థికి విధ్యే ముఖ్య ప్రామాణికమని అంటూ ప్రతి విద్యార్థీనీ విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు దేశం గర్వపడేలా శ్రద్ధగా చదువుకొని చదువుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు.అనంతరం పిల్లలతో కలిసి ముచ్చట్లు పెడుతూ వారి సాధక బాధకాలను తెలుసుకొని.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై మరింత చొరవ చూపుతానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హామీ ఇచ్చారు. తదంతరం మంచు లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను ప్రారంబించిన ప్రభుత్వ విప్,శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా,ఎంఈఓ వెంకటయ్య, మంచు లక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఐశ్వర్య, రాబిన్ హుడ్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, జిఎస్ హెల్పింగ్ హ్యాండ్ కోఆర్డినేటర్ జైన్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ మహీంద్రా రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,సుజాత,రత్నకర్మాణి,దీక్షిత్, సీనియర్ నాయకులు, విష్ణువర్ధన్ రెడ్డి,గిరి, వెంకటేష్,యాదయ్య, రవీంద్ర ప్రసాద్ దుబే, పాఠశాల పిల్లలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సూపర్ మాక్స్ ఉద్యోగులకు అండగా కొలన్ హనుమంత్ రెడ్డి






**శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్లలో సూపర్ మాక్స్ బ్లేడ్ల కంపెనీ వారు గత కొన్ని నెలలుగా ఉద్యోగస్తులకు వేతనాలు చెల్లించనందున ఉద్యోగుల జీవనం అస్తవ్యస్తంగా మారడంతో వారు ధర్నా చేపట్టారు. వారికి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి ధర్నాలో పాల్గొని వారికి కాంగ్రెస్ పార్టీ తరుపున సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు తక్షణమే చెల్లించాల్సిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. స్థానిక ఎమ్మెల్యేకు గత కొన్ని నెలలుగా ఉద్యోగులు పడుతున్న కష్టాలు పడ్డాడం లేదా అని ప్రశ్నించారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో సూపర్ మాక్స్ ఉద్యోగులను ఆదుకుంటామని భరోసా నిచ్చారు కొలన్ హన్మంత్ రెడ్డి.

# బ్రిడ్జి నిర్మాణానికి 20 కోట్లతో శంకుస్థాపన

- ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్.
- ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే అభివృద్ధి సాధ్యం.



**శుభ తెలంగాణ :**సీఎం హయాంలోనే అభివృద్ధి సాధ్యంమని డోర్నకల్ శాసనసభ్యుడు డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. శుక్రవారం సీరోల్ మండలం మోదుగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆకేరు వాగు పై 20 కోట్ల వేగంతో హై లెవెల్ వంతెన నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యా మాట్లాడుతూ వర్షాకాలం రావడంతో వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లాలంటే ఉమ్మడి అందనాలపాడు, మన్నెగూడెం, మోదుగడ్డ తండా గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ గమనించి సీఎం కేసీఆర్ కృషితోనే మన్నెగూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి దుబ్బ తండా వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. దేశంలో ఇక్కడ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతుందని సీఎం కేసీఆర్ కృషి తోనే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, అనంతరం మన్నెగూడెం గ్రామంలోని పిఏసిఎస్ సొసైటీ 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యుడు రెడ్యా నాయక్. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎంపీపీ డిఎస్ బాలు నాయక్, మన్నెగూడెం సొసైటీ చైర్మన్ కొండపల్లి సీతారాంరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అంగోత్ హరీష్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎల్లమద్ది మన్మధరావు, సర్పంచులు బానోతు రమేష్, అంగోత్ మోహన్, కొండపల్లి రాధిక, ఎంపీటీసీ నీలా రమేష్, విజయ పాల్ రెడ్డి, గొల్లచెర్ల ఎంపిటిసి భూక్య శ్రీనివాస్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు రామనాథం, వీరన్న, నరేష్ ,వెంకట్య,సొసైటీ డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్ లు, డిఇ మహేష్, డోర్నకల్ ఎంపీడీవో బి వి చలపతిరావు, ఎంపీఓ మున్వర్ బేగ్,సీరోల్ తాసిల్దార్ దామోదర్, మన్నెగూడెం సొసైటీ సీఈవో సతీష్, పంచాయతీ కార్యదర్శిలు గ్రామ పెద్దలు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ మండలంలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సుడిగాలి పర్యటన





**శుభ తెలంగాణ :**ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నూతన భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కాదులూరు తండాలో గిరిజన కమిటీ హాల్ భవనానికి శంకుస్థాపన చేసిన చేశారు. సర్మాని కుంట పరిధిలోని బ్రెకల్ కుంట తండాలో ఎస్టి కమ్యూనిటీ హాల్ భవనానికి మరియు నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసారు. సంగ్యతండా పరిధిలోని కడిలబాయి తండాలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన చేసారు. టేక్మాల్ మండల కేంద్రంలో బతుకమ్మ చీరలు మరియు హౌస్ డ్యామేజ్ చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ మండల సీనియర్ నాయకులు భాస్కర్ మాజీ ఎంపీటీసీ సిద్ధప్ప మాజీ కోఆప్షన్ సభ్యులు సలీం మరియు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ లకు శంకుస్థాపన,20లక్షల సిసి రోడ్లు





- అంగన్వాడి భవనం రిపేరు.
- ప్రహరీ గోడ, బందెల దొడ్డి నిర్మాణాలకు నిధులు.
- స్పోర్ట్స్ కిట్స్ అందజేత.
- బతుకమ్మ చీరల పంపిణీ.
- అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పట్టాలి.

**శుభ తెలంగాణ :**గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఇళ్ల పట్టాలు, స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరలు, అర్హులైన లబ్ధిదారులందరికీ అందజేశారు. కార్యక్రమంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పాటుపడే మహోన్నత నాయకుడు కేసీఆర్ అంటూ చదువుకునే విద్యార్థులు ఆ కాలంలో తిండి సరిగా ఉండక దొడ్డు బియ్యంతో చాలీచాలని అన్నంతో సరిపెట్టుకున్న ఆ రోజులలో గత పాలకులు ఆ విధంగా పాలిస్తే, ఈ 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క విద్యార్థికి బ్రేక్ ఫాస్ట్ తో కూడా ఆరోగ్యకరమైన భోజనం అందిస్తూ, సన్న బియ్యం, రాగి జావా, త్రాగునీరు రోజు రకరకాల వంటలతో గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్యకరమైన భోజనం పెడుతున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు మనమంతా రుణపడి ఉండాలని పిల్లల ఆరోగ్యం మీదనే కెసిఆర్ కు ఎంత ప్రేమ ఉందో తెలంగాణ లో ఉన్న ప్రజలందరి మీద ఆయనకు అంతకంటే ప్రేమ ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక కుటుంబంలో బిఆర్ఎస్ పథకాలు పొందే విధంగా ఆయన చేస్తున్నారని రైతులకు రోజుకు 24 గంటలు ఇస్తున్న ఈ తెలంగాణ రాష్ట్రంలో పక్క పార్టీల వారు రోజుకు 3 గంటలు మాత్రమే సరిపోతుందని ఆ పార్టీల నాయకులు రైతులను మోసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్ ఇతర పార్టీ వాళ్లు కల్లబొల్లి మాటలు చెప్తున్నారని వారి మాటలు నమ్మొద్దని అన్నం పెట్టే రైతన్నకి సున్నం పెడదామని ఇతర పార్టీ వాళ్లు ఎదురుచూస్తున్నారని అలా జరగకుండా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని ఆయన అన్నారు.ఆడపడుచులకు బతుకమ్మ చీరలతో పాటు యువకులకు స్పోర్ట్స్ కిడ్స్ ను అందించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న అంగన్వాడి భవన నిర్మాణానికి కావాల్సిన నిధులు కూడా సమకూర్చినట్టు తెలుపుతూ సిసి రోడ్ల కు కూడా శంకుస్థాపన చేసి ప్రతి గ్రామాలు, తండాలు ప్రజలందరికీ నిధులు కేటాయించిన మహోన్నత నాయకుడు చంద్రశేఖర రావు మాత్రమే అని రాబోయే రోజులలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించే విధంగా కేసీఆర్ కృషి చేస్తాడని అన్నారు. జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి కాసిం, వైసిపి ఆరే వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, సర్పంచ్ మని చందన, సీనియర్ నాయకులు జలగం సంపత్ రావు, ఎంపిటిసి కిషన్ ఎంపీడీవో రోజా రాణి, తాసిల్దార్ అశోక్ కుమార్, మండల కో ఆప్షన్ ఎండి రహీం, పెసరి శివ, నవీన్ బోడ ఎల్లయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## డబుల్ బెడ్ రూమ్ లకు శంకుస్థాపన,20లక్షల సిసి రోడ్లు

- అంగన్వాడి భవనం రిపేరు.
- ప్రహరీ గోడ, బందెల దొడ్డి నిర్మాణాలకు నిధులు.
- స్పోర్ట్స్ కిట్స్ అందజేత.
- బతుకమ్మ చీరల పంపిణీ.
- అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పట్టాలి.



**శుభ తెలంగాణ :**గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఇళ్ల పట్టాలు, స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరలు, అర్హులైన లబ్ధిదారులందరికీ అందజేశారు. కార్యక్రమంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పాటుపడే మహోన్నత నాయకుడు కేసీఆర్ అంటూ చదువుకునే విద్యార్థులు ఆ కాలంలో తిండి సరిగా ఉండక దొడ్డు బియ్యంతో చాలీచాలని అన్నంతో సరిపెట్టుకున్న ఆ రోజులలో గత పాలకులు ఆ విధంగా పాలిస్తే, ఈ 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క విద్యార్థికి బ్రేక్ ఫాస్ట్ తో కూడా ఆరోగ్యకరమైన భోజనం అందిస్తూ, సన్న బియ్యం, రాగి జావా, త్రాగునీరు రోజు రకరకాల వంటలతో గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్యకరమైన భోజనం పెడుతున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు మనమంతా రుణపడి ఉండాలని పిల్లల ఆరోగ్యం మీదనే కెసిఆర్ కు ఎంత ప్రేమ ఉందో తెలంగాణ లో ఉన్న ప్రజలందరి మీద ఆయనకు అంతకంటే ప్రేమ ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక కుటుంబంలో బిఆర్ఎస్ పథకాలు పొందే విధంగా ఆయన చేస్తున్నారని రైతులకు రోజుకు 24 గంటలు ఇస్తున్న ఈ తెలంగాణ రాష్ట్రంలో పక్క పార్టీల వారు రోజుకు 3 గంటలు మాత్రమే సరిపోతుందని ఆ పార్టీల నాయకులు రైతులను మోసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్ ఇతర పార్టీ వాళ్లు కల్లబొల్లి మాటలు చెప్తున్నారని వారి మాటలు నమ్మొద్దని అన్నం పెట్టే రైతన్నకి సున్నం పెడదామని ఇతర పార్టీ వాళ్లు ఎదురుచూస్తున్నారని అలా జరగకుండా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని ఆయన అన్నారు.ఆడపడుచులకు బతుకమ్మ చీరలతో పాటు యువకులకు స్పోర్ట్స్ కిడ్స్ ను అందించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న అంగన్వాడి భవన నిర్మాణానికి కావాల్సిన నిధులు కూడా సమకూర్చినట్టు తెలుపుతూ సిసి రోడ్ల కు కూడా శంకుస్థాపన చేసి ప్రతి గ్రామాలు, తండాలు ప్రజలందరికీ నిధులు కేటాయించిన మహోన్నత నాయకుడు చంద్రశేఖర రావు మాత్రమే అని రాబోయే రోజులలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించే విధంగా కేసీఆర్ కృషి చేస్తాడని అన్నారు. జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి కాసిం, వైసిపి ఆరే వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, సర్పంచ్ మని చందన, సీనియర్ నాయకులు జలగం సంపత్ రావు, ఎంపిటిసి కిషన్ ఎంపీడీవో రోజా రాణి, తాసిల్దార్ అశోక్ కుమార్, మండల కో ఆప్షన్ ఎండి రహీం, పెసరి శివ, నవీన్ బోడ ఎల్లయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకం ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు





**శుభ తెలంగాణ :** శుక్రవారం "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" పేరుతో కొత్త పథకాన్ని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హర్ నాథ్ రెడ్డి, చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ హరీష్, తదితరులు సైతం చిన్నారులతో కలిసి సహ పంక్తిలో కూర్చుని అల్పాహారం తిన్నారు. విద్యార్థుల కోసం వండిన పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పని దినాల్లో ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందించాలని, శుచి శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారులను ఎమ్మెల్యే, కలెక్టర్ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రతి రోజు క్రమం తప్పకుండా బడికి వస్తూ చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించుటకు ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయత కోణంలో ఆలోచించి ముఖ్యమంత్రి అల్పాహార పథకంను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

రాష్ట్రంలో 27,147 ప్రభుత్వ పాఠశాలలో చదివే 23 లక్షల మంది విద్యార్థులకు కడుపు నిండా ఫుడ్ లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. బడి ప్రారంభానికి ఓ అరగంట ముందు అల్పాహారం అందించనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఏ సంక్షేమ రంగాన్ని తీసుకున్న ఎంతో ఆలోచించి ప్రారంభిస్తారని అన్నారు. ఆడ పిల్లల పెండ్లికి సహాయంగా కల్యాణ లక్ష్మి అందిస్తుంటే దాని ద్వారా బాల్య వివాహాలు తగ్గాయని అన్నారు. బాలింతలకు కేసీఆర్ కిట్ అందించడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో సహజ ప్రసవాలు పెరిగి మాత శిశు మరణాలు తగ్గాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం అందించడం వలన విద్యార్థుల్లో రక్తహీనత లోపం తగ్గించి విద్యార్థులు ఆరోగ్యం, పెరుగుదలను మెరుగుపరుస్తుంది అన్నారు. ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు సహకరిస్తుందని, పౌష్టికాహారం లోపాన్ని తగ్గిస్తుందని, వారి దృష్టి చదువుపై మరింత ఫోకస్డ్‌గా ఉండేలా అల్పాహారం అందిస్తోందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు అందించడం వలన సీజనల్ జ్వరాలు, డెంగ్యూను అరికట్టడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఒక వేయి రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయగా అందులో సగం బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలలో "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దసరా సెలవుల తరువాత "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" అన్ని ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులోకి వస్తుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వెసులుబాటు కలుగుతుందని, 20 లక్షల కుటుంబాల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ముఖ్యమంత్రి అల్పాహార పథకంను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచే దిశగా చేపట్టిన "ముఖ్యమంత్రి అల్పాహార పథకమని తెలిపారు. పంచాయతీ రాజ్, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖల సమన్వయంతో పథకంను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హర్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు, బొగ్గారపు దయానంద్, చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, చైర్మన్ శ్రీధర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ హనుమంత రావు, విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, డైరెక్టర్ దేవసేన, జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## 94 వ రోజు గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర



**శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏ గడప తట్టినను ఏ అవ్వని అడిగినా గతంలో బిక్షపతి యాదవ్ చేసిన అభివృద్ధి, సేవ కనిపిస్తుంది.మనసు నిండా కాషాయ జెండా రంగు పునుముకొని ఒంటినిండా ప్రజా సేవ చెయ్యాలనే తపనతో బయలుదేరిన నన్ను ఆశీర్వదించగలరని కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.అధికారపక్ష పార్టీ సవాళ్లను,ఎదురుదాడులను ఎదుర్కొంటూ మొదలుపెట్టిన గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర ఈరోజు చందానగర్ డివిజన్ తారా నగర్ మార్కెట్, చందానగర్ మెయిన్ రోడ్డు నందు బిజెపి పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మాట ప్రకారంగా హామీలు నెరవేరుస్తూ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ ప్రజలకు ఎంత గౌరవం మేలు జరుగుతాయని తెలుపుతూ. ఇంకా రెండు నెలలు కెసిఆర్ ఇంటికి వెళ్లే సమయం ఆసన్నమైందని గౌరవ అధ్యక్షులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కాషాయ జెండా ఎగరవేసి పేద ప్రజల ఆకాంక్షను తీరుస్తారని హామీ ఇచ్చారు... రాఘవేంద్రరావు, నవతారెడ్డి రామ్ రెడ్డి, నవతారెడ్డి, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, అర్జున్, రవి ,అశోక్, బాబు, చారి ఆంజనేయులు మొదలవారి పాల్గొన్నారు.

# గ్రామ సభలో నిర్ణయించిన పేదలకు మాత్రమే ఇవ్వాలి



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని సంగెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ సభ్యులు బద్దం సంజీవరెడ్డి విలేకరుల సమావేశంలో గ్రామంలోని పలు సమస్యలపై మాట్లాడుతూ సంఘం గ్రామంలో మాధవరెడ్డి అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలు మాత్రమే కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే పైల్లా శేఖర్ రెడ్డి అభివృద్ధి చేసిన పనులు కనిపిస్తలేవని ఇకనైనా గ్రామసభ ద్వారా నిజమైన నిరుపేద అభ్యర్థులకు సంక్షేమ పథకాలు అందజేయాలని దళిత బంధుపదకం లొ బీసీ బందు పథకం పదకం లొ గృహలక్ష్మి పథకాలలో రాజకీయ జోక్యం వలన అసలైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని టిఆర్ఎస్ కార్యకర్తలకు లీడర్లకు సంక్షేమ పథకాలు పొందుతున్నారని ఇకనైనా గ్రామసభ ద్వారా అర్హులైన అభ్యర్థులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని మాట్లాడినారు.

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అప్పుడే బడుగు బలహీన వర్గాలు అన్ని కులాలకు సమాన అవకాశాలు సంక్షేమ పథకాలు అందుతాయని సోనియాగాంధీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల వలన తెలంగాణ బంగారు తెలంగాణగా ఏర్పడుతుందని ఇకనైనా తెలంగాణ ప్రజలు ఆలోచించి చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మాట్లాడారు.

# ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడా అని .. నేతలలో టెన్షన్ ..!

- కాంగ్రెస్ పార్టీ గెలుపు? కోసం. నేతలు పడరాని పాట్లు
- మాజి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంటింటి ప్రచారం

**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలో మాజి ఇల్లందు శాసనసభ్యులు , భద్రద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పి చైర్మన్ కోరం కనకయ్య బయ్యారం మండల కేంద్రంలో జగ్గుతండా, కాకతీయ నగర్ , గాంధీ సెంటర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇల్లందు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్టు కన్ఫామ్ కాకున్నా కాంగ్రెస్ శ్రేణులతో , నాయకులతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడంపై పలువురు పలు రకాలుగా చర్చానీయాంశంగా మారింది. గతంలో 2014 సం,,లో ఇల్లందు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టి నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది అనతికాలంలోనే అధికార బిఆర్ ఎస్ పార్టీలో చేరిపోయారు. 2018 సం,లో సార్వత్రిక ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ కాంగ్రెస్ పార్టినుండి ఎమ్మెల్యేగా గెలుపొంది మూడు నెలల కాల వ్యవధిలో అదికార బిఆర్ ఎస్ లో చేరి పోయారు. అందరికంటే ముందే అధికార పార్టి సిట్టింగ్ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ టిక్కెట్టు కన్ఫామ్ అయి ప్రభుత్వ పథకాల ప్రచారంలో ముందున్నారు. దీనితో ఎప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందోనని నేతల ఆశావాహులు తమ ఎన్నికల ప్రచారంనకు జనం బలంతో పడరాని పాట్లు పడుతూ.. ప్రచారం చేస్తూ ఎన్నికల హెూరు ఇప్పుడే వచ్చినట్లు నేతలు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి తెగ టెన్షన్ పడుతూ , స్తానిక ప్రజలకు రోజు వారి కూలి ఇస్తూ ప్రచార జోరును నేతలు నాయకులు కొనసాగిస్తున్నారు.



# వ్యవసాయ అధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు.



**శుభ తెలంగాణ :**గూడూరు మండలంలోని రాములు తండాలో ఏసీబీ అధికారులు ఆకస్మాత్తుగా సోదాలు నిర్వహించడం జరిగింది.జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నూనవత్ రాధ బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేయడం జరిగిందని వారి ఇళ్లలో ఏం దొరకలేదని ఒకసారి రాములు తండా గ్రామం ఉలిక్కిపడింది. కరీంనగర్ జిల్లాలో డిడి ఎప్టిసి గా వీరు నాయక్ విధులు నిర్వహిస్తున్నారని ఏసీబీ సిఐ శ్యాంసుందర్ శుక్రవారం హనుమకొండ ,గూడూరు తొర్రూరు, వీరు నాయక్ సొంత ఇండ్లలో ఉదయం నుండి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరు నాయక్ కు ఉండే ఆస్తుల కంటే ఎక్కువ మించి ఉన్నాయని, ఉన్నట్టు మా దగ్గరికి ఫిర్యాదు వచ్చిన మరుక్షణమే సోదాలు నిర్వహించడం జరిగిందని రాములు తండాలో ఏమి పత్రాలు దొరకలేదని ఇంకా సోదాలు చేయాల్సినది ఉన్నదని సిఐ శ్యాంసుందర్ తెలిపారు. సిబ్బంది ప్రవీణ్ శ్రీధర్ లు ఉన్నారు.

## దళిత బంధు పథకం బీసీ బందు, గృహలక్ష్మి లో గ్రామ టిఆర్ఎస్ నాయకుల ప్రమేయం ఉందొద్దు

- అర్హులైన వారందరికీ ఇవ్వాలని గ్రామపంచాయతీ ఎదుట ధర్నా
- కేవలం వారి పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందుతున్న పథకాలు



**శుభ తెలంగాణ :**అఖిల పక్షాల ఆధ్వర్యంలో అర్హులైన వారందరికీ గృహలక్ష్మి దళిత బంధు పథకాలను అమలు చేయాలని, పులిగిల్ల గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం స్థానిక ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వడ్డేమాను దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలన్నీ గ్రామ సభ ద్వారా ఎంపిక చేసి అర్హులైన వారికి ఇవ్వాలని నిబంధన ఉండగా, దానిని స్థానిక ప్రజాప్రతినిధులు ఉల్లంఘించి బీఆర్ఎస్ కార్యకర్తలకు, స్థానిక ఎమ్మెల్యే అనుచరులకు మాత్రమే గృహలక్ష్మి దళిత బంధు పథకాలు ఇస్తున్నారని ఆరోపించారు. పులిగిల్ల 30కి పైగా గృహలక్ష్మి పథకం కింద అర్హులను గుర్తించి ఇవ్వాలని మంజూరు కాగా మంజూరు కాగా గ్రామంలో అందులో స్థానిక సర్పంచ్ ఎంపీటీసీలు జోక్యం చేసుకుని బీఆర్ఎస్ కార్యకర్తలకే 25 కి పైగా మంజూరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. దళిత బంధు 14 యూనిట్లు మంజూరు కాగా , బీ ఆర్ఎస్ పార్టీ కమిటీలో మన నాయకులకు మాత్రమే ఈ దళిత బంధు వచ్చేలా ఎమ్మెల్యే ద్వారా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి అవకతవకల విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం ఉందని గ్రామంలో భాగంగా ఉన్న ప్రజలందరికీ ఈ పథకాలు వర్తింప చేయాలని దీనిపై స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని ఆయన కోరారు.. స్థానిక ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు స్పందించిన పక్షంలో గ్రామంలో తిరగనివ్వమని ఎక్కడికి అక్కడ అడ్డుకొని తీరుతామని, అర్హులైన వారందరికీ న్యాయం జరిగేంత వరకు ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, ప్రెసిడెంట్లు, పలుసం భాస్కర్,జక్క దామోదర్ రెడ్డి, సిపిఎం నాయకులు వేముల ఆనంద్, వేముల అనిల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లెర్ల మహేష్, అజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు వేముల జ్యోతిబసు, నాగరాజు, అఖిలపక్షాల కార్యకర్తలు, మహిళలు, దళితులు పాల్గొన్నారు...

## తక్షణమే చిన్నారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**శుభ తెలంగాణ :** ఒక పసి హృదయం ఆశ్రయం కోసం తన్లాడింది. అమ్మానాన్నల పేదరికాన్ని చూసి విలవిలలాడింది. కళ్ళ నిండా ఎన్నో కోరికలు...బాగా చదువుకొని ఎదగగలనని తపనలు..ఒక సహృదయ మంత్రి వెంటనే స్పందించి అతడి కలను నిజం చేసింది. ఆ బాలుడి కుటుంబానికి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇంటిని మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకుంది. ఇది ఎక్కడో కాదు.. మన దగ్గర.. మహేశ్వరం నియోజకవర్గంలో రావిర్యాల గ్రామంలో జరిగింది. ఆ బాలుడి పేరు ఈ. విష్ణు జగదీష్ రావిర్యాల ప్రభుత్వ పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్నాడు. వెంటనే స్పందించి మానవతను చాటుకున్న మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం నాడు ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని రాష్ట్ర ఆర్థిక, వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీష్ రావు, విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డిలు కలిసి మహేశ్వరం మండలంలోని రావిర్యాల గ్రామంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత ఇదే పాఠశాలలో 7 వ తరగతి చదుతువుతున్న ఈ. విష్ణు జగదీష్ అనే విద్యార్థి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వద్దకు వచ్చి తన గోడును వెళ్లబోసుకున్నాడు. మా తల్లితండ్రులు నిరుపేదలని, పూట గడవడం కోసం హెూటల్లో పనిచేస్తున్నారని, స్వంత గూడు లేక చాలీచాలని అద్దె ఇంట్లో ఉంటున్నామని, ఇరుకు గదుల్లో ఉండి సరిగా చదువుకోలేక పోతున్నానని, మాకు ఒక ఇంటిని మంజూరు చేస్తే తాను శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకుంటానని చెపుతుండగా ఒక్కసారిగా మంత్రి చలించిపోయారు. ఆ బాలుడిని ఒక్కసారిగా అక్కున చేర్చుకున్నారు. నీ కుటుంబానికి తాను అండగా ఉంటానని చెప్పి అప్పటికప్పుడు ఆ కుటుంబానికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించి అక్కడే ఉన్న రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నువ్వు కోరుకుంటున్నట్లు ఇల్లు మంజూరు చేస్తున్నాను.. నువ్వు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆ బాలుడిని ఆశీర్వదించారు.

# అల్పాహారం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత విద్యా ప్రమాణాలు పెరుగుతాయి





- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణి
- పాల్గొన్న పలు ప్రజాప్రతినిధులు

**శుభ తెలంగాణ :** అల్పాహారం అందించడం వలన విద్యార్థులలో ఏకాగ్రత, విద్యా ప్రమాణాలు పెరుగుతాయని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని వలిగొండ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టరు ప్రారంభించారు. జిల్లా కలెక్టరు, జిల్లా రెవిన్యూ అడినషల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, ఎం.పి.పి. నూతి రమేశ్ రాజు, జడ్పిటిసి వాకిటి పద్మ, మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బోళ్ల లలిత, మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ..... ఈరోజు రాష్ట్రమంతటా ప్రతి నియోజక వర్గంలో ఒక ప్రభుత్వ పాఠశాల చొప్పన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం క్రింద విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే కార్యక్రమం ప్రారంభమైనదని, ఈనెల 26 నుండి ప్రతి పాఠశాలలో అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పలు మార్పులు తేవడం జరిగిందని, ప్రభుత్వ స్కూళ్లలో మంచి క్యాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, మన ఊరు మన బడి కార్యక్రమాల క్రింద ప్రభుత్వ పాఠశాలలో 12 అంశాలలో మౌళిక వసతులతో ప్రభుత్వ స్కూళ్లు అభివృద్ధి చెందుతున్నాయని, రీడింగ్ కార్నర్స్ ఏర్పాటుతో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రయివేటు స్కూళ్ల కన్నా ప్రభుత్వ స్కూళ్లలో వసతులు ఇంకా పెరుగుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో టెక్స్ట్ పుస్తకాలతో పాటు నోట్ బుక్స్ వచ్చాయని, విద్యార్థులకు కావలసిన బుక్స్, డ్రెస్సులు ప్రభుత్వమే సమకూరుస్తున్నదని, మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం, విద్యార్థులకు కావలసిన అవసరాలను ప్రభుత్వమే అందిస్తున్నదని, రాత్రి డిన్నర్ తప్ప అన్నింటిని ప్రభుత్వమే మంచి ప్రమాణాలతో అందించడం జరుగుతున్నదని, ఇంగ్లీషు మీడియంలో కూడా బోధన ఏర్పాటు చేయడం జరిగిందని, తల్లిదండ్రులు తమ పిల్లల బాగు కోసం ఆలోచించే వసతులను ప్రభుత్వమే కల్పిస్తున్నదని, ప్రభుత్వం విద్యా రంగానికి ఇన్ని వసతులు కల్పిస్తున్నదంటే అందుకు ఒకే లక్ష్యముందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెరగాలని, ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను విద్యార్దులు అందిపుచ్చుకొని తమ విద్యా ప్రమాణాలను పెంచుకోవాలని అన్నారు. తలిదండ్రులు తమ పిల్లలను రెగ్యులర్ గా పాఠశాలలకు పంపాలని, విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా క్లాసులకు హాజరు కావాలని కోరారు. పాఠశాలల్లో అల్పాహారం ఏర్పాట్లను పరిశుభ్రంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకుంటారని, ప్రతి రోజూ ఉదయం 8-45 గంటలకు అల్పాహారం అందిస్తారని తెలిపారు.
కార్యక్రమంలో సమగ్ర శిక్షణ, అలింకో భాగస్వామ్యంతో దివ్యాంగ చిన్నారులకు ట్రైసైకిళ్లను అందించారు.
కార్యక్రమంలో ఎంపిటిసిలు పి.రమేశ్, కె.యశోద, పి.భాగ్యమ్మ, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

# వేసిన మోరిలను ఎందుకు తోవించారో..

- సర్పంచి వేసిన మోరిలను తీయడం వెనక అంతర్యం ఏమిటి
- వాటాలు ముట్టకపోవడమేనా.?
- బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మందుల యాకూబ్




**శుభ తెలంగాణ :**మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ కి వెళ్లే మార్గంలో గతంలో వేసిన మోరిలను ఎందుకు తోవించారో అధికారులు సమాధానం చెప్పాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ హాస్టల్ విద్యార్థులతో కలిసి రోడ్డుపై బైఠాయించి, ధర్నా కార్యక్రమం నిర్వహించి, తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ కు మోరీలు వెయ్యాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను వేడుకుంటే మోరీలు వేశారని, కానీ అధికారులు మోరీలు తీయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మట్టి రోడ్డును మోరీలను వేశారని, కానీ ప్రభుత్వ అధికారులు బిల్లులు రాకపోవడం, వాటాలు ముట్టకపోవడంతో వేసిన మోరీలను ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కలిసి అట్టి మోరిలను తీశారని ఆయన ఆరోపించారు. ఎస్సీ హాస్టల్ విద్యార్థులు అంటే అంత చులకనా.? మాపై ప్రభుత్వ అధికారులకు చిన్న చూపు ఏంటి అని మండిపడ్డారు. ఈ ధర్నా కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలు మద్దతు తెలిపాయని ఆయన అన్నారు. ఇప్పటికే ఎస్సీ హాస్టల్ కు వెళ్లే మార్గంలో పందులు, కుక్కలు, క్రిమి కీటకాలు వస్తున్నాయని భయం గుప్పిట్లో విద్యార్థులు ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే తీసివేసిన మోరీలను వెయ్యాలని డిమాండ్ చేశారు. గతంలో రోడ్డును వేసిన అధికారులు ఎందుకు తీసారో అర్థం కావట్లేదని, అధికారులకు పొత్తులు కుదరక, పర్సంటేజీలు రాకపోవడంతో మోరీలు తీయించి, స్థానిక సర్పంచ్ రజితను అడగగా గతంలో వేసిన మోరిలను అధికారులు తీసివేశారని, అధికారులే ఆ మోరీలను తీసినట్లు ఆయన తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ శశాంక స్పందించి తీసివేసిన మోరిలను వెయ్యాలని, హాస్టల్ వరకు సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజ్ నిర్మించాలని ఆయన తెలిపారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన రజాక్



**శుభ తెలంగాణ :**మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామంలో తెలంగాణ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, పంపిణి చేసిన సూర్యాపేట రైతు బంధు అధ్యక్షుడు ఎస్ ఎ రజాక్. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి మరియు గోరంట్ల సర్పంచ్ దామర్ల వెంకన్న, ఎంపిటిసి శిరంశెట్టి వెంకన్న ఎంపీడీఓ సరోజినీ మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామానికి భూమిని కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం



**శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండల కేంద్రంలోని తాళసింగారం గ్రామం లో సర్వే నెంబర్ 15 లో గల ఒక ఎకరం 10 గుంటలు భూమిని అన్యాక్రాంతం కాకుండా తల్లాసింగారం లో గల మాల మాదిగలకు వైకుంఠ ధమానికి కేటాయించవల్సిందిగా చౌటుప్పల్ ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి నరసింహ శుక్రవారం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మాల మాదిగలకు వైకుంఠధామం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. గ్రామంలోని సర్వే నెంబర్ 15 లో ఉన్న ఎకరం 10 గంటల భూమిని వైకుంఠధామానికి కేటాయించాలని తన వినతిపత్రంలో కోరారు.
ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరినర్సింహా, తాళ్ళాసింగారం మాదిగ సంగం అధ్యక్షులు సుక్క కృష్ణ , మాజీ అధ్యక్షులు ధోనకొండకృష్ణ , గౌరవ అధ్యక్షులు దొనకొండ కృష్ణ , దొనకొండజనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం!..





**మరో గొప్ప మానవీయ సంక్షేమ పథకం ఇది!..**

**శుభ తెలంగాణ :**

- డ్రాపౌట్స్ తగ్గించి పోషకాహారం లోపాన్ని అధిగమించడంలో గణనీయంగా పాత్ర పోషించే బెస్ట్ స్కీమ్ ఇది
- సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభించి విద్యార్థుల తో కలిసి బ్రేక్ పాస్ట్ చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ
- గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లోని మండల ప్రాథమిక పాఠశాల లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎం ఈ ఓ వెంకటయ్య, కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి , జగదీశ్వర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి విద్యార్థుల తో కలిసి బ్రేక్ పాస్ట్ చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ .
- ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉదయం పూట ఆకలి తీర్చే గొప్ప పథకం సీఎం బ్రేక్ పాస్ట్ . ఈ పథకంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా గా ఉంది అని. ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ఇంత గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి విద్యార్థుల తరుపున ,నా తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల విద్యార్థులకు ఉపయోగపడుతుంది అని .
- మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 73 ప్రభుత్వ పాఠశాలలో 22,000 విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పిల్లలకు పౌష్ఠికాహారం అందిస్తున్నాం అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.
- దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క
- రాష్ట్రం తెలంగాణ రాష్టం అని. సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం విద్యా వ్యవస్థలో సమూల మార్పు తెస్తుంది. సీఎం కేసీఆర్ ఒక పథకం అమలు చేసే ముందు ప్రజా కోణంలో ఆలోచిస్తారు. అందుకే అవి విజయవంతం అవుతున్నాయి. సామాజిక మార్పుకు కారణం అవుతున్నాయి. దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.
- కళ్యాణ లక్ష్మి రూ. లక్ష ఇచ్చే పథకం మాత్రమే కాదు. కళ్యాణ లక్ష్మి బాల్య వివాహాలను తగ్గించింది. చట్టాలు చేయలేనిది పథకం చేసింది.
- కేసీఆర్ కిట్ 16 వస్తువులు ఇచ్చే పథకం మాత్రమే కాదు, కేసీఆర్ కిట్ వల్ల వంద శాతం ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు జరుగుతున్నాయి.
- మిషన్ భగీరథ అంటే ఇంటింటికీ నల్లాలు మాత్రమే కాదు, మిషన్ భగీరథ వల్ల సురక్షిత తాగునీరు అందుతున్నది. తద్వారా సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టాయి.
- ఇప్పుడు కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ కేవలం విద్యార్థుల కడుపు నింపే కార్యక్రమం మాత్రమే కాదు,
- స్కూల్స్ లో డ్రాప్ ఔట్స్ తగ్గించి, బడి బాట పట్టించి, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తెచ్చే గొప్ప పథకం అని .
- 9, 10 తరగతుల విద్యార్థులకు దేశంలో మనం మాత్రమే భోజనం అందిస్తున్నాం.
- ఇంగ్లీష్ మీడియంలో చదువు చెబుతున్నాము. 1000 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- ఆడపిల్లల కోసం ప్రత్యేక విద్యాలయాలు ప్రారంభించాం.
- దసరా తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు అవుతుంది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.
- సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్
- రేపటి తరాన్ని పోషకాహార లోపం నుండి దూరం చేసి రేపటి తరం బలంగా, తెలివిగా తయారవుతారు!.
- యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్ (%ఖచీ×జజుఖీ%) ప్రకారం 33% అమ్మాయిలు పేదరికం మూలంగా డ్రాపౌట్స్ ఉన్నాయని తమ నివేదికలో పేర్కొంది!..
- నేషనల్ ఫ్యామిలీ హెల్త్ స్కీం (%చీఖీనూ%) ప్రకారం 35.5% పోషకాహారం లోపంలో ఉన్నారని తమ నివేదికలో పేర్కొన్నారు!.
- సీఎం అల్పాహారం వల్ల వచ్చే లాభం ఏంటి,
- ఇండియాలో స్కూల్ డ్రాపవుట్స్ లలో అతి తక్కువలో వుంది తెలంగాణ స్టేట్, ఇంకా పిల్లలలో పోషకాహారా లోపం తగ్గుతుంది, వయస్సుకు తగ్గ ఎదుగుదల లేని పిల్లల సంఖ్య తగ్గుతుంది, ఈ లోపాలు బీజేపీ గవర్నమెంట్ రాష్ట్రాలలో ఎక్కువగా వున్నాయి,కానీ ఆ లోపాలు తెలంగాణ స్టేట్ లో తగ్గిపోయి వచ్చే తరం బలంగా, తెలివిగా మంచి విద్యతో తయ్యారు అవుతుంది.
- నాప్కిన్ పాడ్స్ సున్నితమైన ఇష్యూని కూడా అడ్రస్ చేసి 70 కోట్ల డబ్బులతో దాదాపు 30 లక్షల పాడ్స్ తో 8%త్ర% నుండి ఇంటర్మీడియట్ పిల్లలకి అందిస్తున్న కేసీఆర్ వంటి మానవీయ నాయకున్నే ఎవరైనా కోరుకునేది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.
- ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**శుభ తెలంగాణ :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పదనాన్ని పెంచేందుకు పుట్టింటి కానుకగా ఆడబిడ్డలకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందిస్తున్నదని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం, తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ముందస్తుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఆనందోత్సాహాల మధ్య అత్యంత ఘనంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో నే పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ కేవలం తెలంగాణ రాష్ట్రం లోనే ఉందని, దసరా ఉత్సవాల్లో భాగంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉందని మంత్రి అన్నారు. అన్ని పండుగలను గౌరవిస్తూ, అందరిని సమానంగా చూస్తూ కానుకలు అందిస్తున్నదేశంలోనే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని మంత్రి అన్నారు.బతుకమ్మ పండుగకు చీరలు, రంజాన్ కు తోఫాలు,క్రిస్మస్ కు గిఫ్ట్ లు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి యావత్ తెలంగాణ ప్రజలు ఆశీర్వాదాలు అందిస్తున్నారన్నారు. రంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో 3 లక్షల 97 వేలు చీరలు రావలసి ఉండగా ఇప్పటి వరకు 3 లక్షల 52 వేలు చీరలు అందాయని తెలిపారు. ఈ సంవత్సరం 19 రంగులు 250 డిజైన్లతో అద్భుతంగా రూపుద్దిదుకున్నాయని తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో 5 వేల చీరలను పంపిణి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి 18 ఏళ్ళు వయస్సు నిండిన యువతులు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రతి ఏటా మహిళలకు పుట్టింటి కానుకగా అందిస్తున్న చీరల వెనుక నేతన్నల కష్టం ఉందని , చేనేత కార్మికుల ఆకలి చావులు,ఆత్మహత్యలు రూపుమాపుతూ, రాష్ట్ర ప్రభుత్వం వారికి పని కల్పిస్తూ, సుమారు 10 వేల మంది నేత కార్మికులు 16 వేల మగ్గాలపై తయారు చేసిన చీరలను నేడు బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ప్రభాకర్, ఆర్డీఓ సూరజ్,స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ళ కు ఘన స్వాగతం పలికిన ముద్దాపురం గ్రామస్తులు

- వివిధ పార్టీల నుంచి టిఆర్ఎస్ లోకి చేరికలు
- పలు నూతన రోడ్లకు శంకుస్థాపనలు





**శుభ తెలంగాణ :**వలిగొండ మండల పరిధిలోని ముద్దపురం గ్రామంలో చుట్టుపక్కల 12 గ్రామాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా ఘన స్వాగతం పలికినారు ఎంపీటీసీ సమరామిరెడ్డి మాట్లాడుతూ వేములకొండ చుట్టుపక్కల గ్రామాలను కలిపి మండలం ఏర్పాటు చేస్తానని సానుకూలంగా స్పందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రజల తరపున ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేసినారు కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది వివిధ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో జాయినింగ్ అయి ఎమ్మెల్యే తోటి కండువా కప్పుకొని పార్టీలో చేరినారు ఎమ్మెల్యే కు చుట్టుపక్కల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు తదనంతరం ముద్దపురం గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు రెండు కోట్ల 35 లక్షల తోటి సాంక్షన్ అయ్యి సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసినారు 20 లక్షల కేటాయించి గ్రామపంచాయతీ నూతన భవనం పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసినారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు ముద్దాపురం సర్పంచ్ ఉప్పల్ రెడ్డి దుప్పల్లి ఎంపీటీసీ నరసయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో జరిగే బహిరంగ సభను

**విజయవంతం చేయాలని మాజీ MLA &తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగోమ్ముల సుధాకర్ రావు అన్నారు**





**శుభ తెలంగాణ :**శుక్రవారం రోజున మండల %దీ=ూ% పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి గోపాల్ రావు ఆధ్వర్యంలో మండల పార్టీ %దీ=ూ% అధ్యక్షులు ఈదురు ఐలయ్య అధ్యక్షతన మండల పార్టీ ముఖ్యనాయకులు మరియు గ్రామ పార్టీ ఇంచార్జిలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి ఈ నెల 09వ తేదీన తొర్రూర్ లో జరిగే కేటిఆర్ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలని కార్యకర్తలను, పార్టీ శ్రేణులను కోరారు,అంతేకాకుండా మంత్రి ఎర్రబెల్లి సహకారంతో మంజూరు ఐనా పనులను వెంటనే ప్రారంభించి, త్వరగా పూర్తి చెయ్యాలని అన్నారు..ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, మాజీ %ూవీజ% చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు,మాజీ %ఖీూజూ% వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్,సలీదండి సుధాకర్, దుంపల సమ్మయ్య,%ఎ%. జ్ఞానేశ్వర చారి,సర్పంచ్లు చింతలా భాస్కర్, ధరవత్ భీమా, ఎంపీటీసీలు ఎదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుకట్ల వీరన్న,పులుగుజ్జా కుమారస్వామి,నీలం సోమయ్య, ధరవత్ బుజ్జమ్మ,జాటోత్ శ్రీనివాస్, అంగోత్ సీతారాం, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఈరెంటి శ్రీనివాస్,మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, %ూవీజ% డైరెక్టర్ %డ% మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు %వీణ%. శరబోద్దీన్, మాజీ ఎంపీటీసీ %డ%మండల పార్టీ ప్రచార కార్యదర్శిలు పసులేటి వెంకట్రామయ్య, లింగాల రమేష్, పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రాముర్తి, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు మద్దెల శ్రీనివాస్,పెద్దవంగర గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంపాక నారాయణ, కోరిపల్లి ఉపసర్పంచ్ ఉట్ల వీరా రెడ్డి,%దీ=ూ% నాయకులు బయన ధర్మాపాల్, మహంకాళి యాకయ్య, %వీణ%. అక్తర్ పాషా, భూక్యా శ్రీనివాస్, గుగులోత్ యాకన్నా తదితరులు పాల్గొన్నారు...

# గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నూతనంగా నిర్మించిన మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ





**శుభ తెలంగాణ :**4 ఎకరాలలో 3 కోట్ల 95 లక్షల రూపాయలతో, అత్యాధునిక హంగులతో, సకల సౌకర్యాలతో నిర్మించిన మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభోత్సవం చేసిన ఎంపీ రంజిత్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా లో రూ. (395 లక్షలు) మూడు కోట్ల తొంబై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మించిన మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి , కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ సాయి బాబా మరియు జి హెచ్ ఎం సి అధికారుల తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ పేద ,మధ్యతరగతి ప్రజలకు అందరికి అందుబాటులో ఉండే విదంగా ,అన్ని హంగుల తో,సకల సౌకర్యాలతో నిర్మించడం జరిగినది అని, సర్వ హంగులతో నిర్మించిన మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. పాపిరెడ్డి కాలనీ లో రూ. (395 లక్షలు) మూడు కోట్ల తొంబై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయం తో ఇంచుమించు 4 ఎకరాల సముదాయంలో నూతనంగా నిర్మించిన మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ప్రజావసరాల దృష్ట్యా మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో ,అదునుతంగా ప్రయివేట్ ఫంక్షన్ హాల్లకు దీటుగా నిర్మించడం జరిగినది అని ,పేద ,మధ్యతరగతి ప్రజలు పెళ్లి లు చేసుకోవడానికి ఇందులో పైన స్టేజి పక్కన రెండు గదులు ,దీపాలు ,విశాలమైన హాల్, అధునూతన టైల్స్ , పార్కింగ్ వంటి సకల వసతులతో నిర్మించడం జరిగినది అని, ఈ ఫంక్షన్ హాల్ కాలనీ వాసులకు, చుట్టు పక్కల కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని కాలనీ అభివృద్ధి మరియు సమస్యల పై చర్చించుకోవడానికి చిన్న చిన్న సమావేశాలు, బర్త్ డే పార్టీలు ,వివాహాలు , పొదుపు సమాఖ్య మహిళా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది అని, సభలు,సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం ఉపయోగపడుతుంది అని. అందరు కలిసి కాలనీ అభివృద్ధికి పాటు పడాలని,కాలనీ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని,ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటాలని అదేవిధంగా కాలనీ లలో తన దృష్టికి వచ్చిన .ఏ చిన్నసమస్యనైనా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని , ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు .

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, ఎస్ ఈ శంకర్ నాయక్, ఈ ఈ శ్రీనివాస్ ఏ ఈ సునీల్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ ,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై యువకుడి బలవన్మరణం



**శుభ తెలంగాణ :** మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. చౌటుప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత 03 సంవత్సరాల క్రితం చత్తీస్గడ్ రాష్ట్రం,బస్తరు జిల్లా చిత్రకోట్ మండలానికి చెందిన సోమనాథ్ నాగు అలియాస్ సోము తండ్రి ప్రభు, వయస్సు 23 సంవత్సరాలు ఇతను బ్రతుకుతెరువు కోసం చౌటుప్పల్ మండలం, ఆరె గుడం గ్రామంనకు వచ్చి శ్రీరామ టింబర్ డిపో నందు కూలీగా పని చేసుకుంటూ జీవిస్తున్నాడు, గత కొన్ని రోజులుగా కుటుంబ సమస్యలతో బాధపడుతూ,మద్యం బాగా సేవిస్తూ ఉన్నాడని, ఈనెల 6 శుక్రవారం ఉదయం ఐదున్నర గంటలకు సోము తన గదిలో లోపల గడియ పెట్టుకొని పై భాగంలో ఉన్న ఇనుప పైపుకు టవల్ సహాయంతో మెడకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు అని మృతుడి మేనమామ అయిన లచ్చిన్ మౌర్య తండ్రి బద్దూరాం మౌర్య, 40 సంవత్సరాలు, వృత్తి కూలీ నివాసం పద గ్రామం, చిత్రకోటి మండలం, బస్టర్ జిల్లా, చత్తీస్గడ్ రాష్ట్రం అను అతను ఫిర్యాదు ఇచ్చినాడు అనీ, మృతుడి మేనమామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దేవేందర్ తెలిపారు.

# సైబరాబాద్ లో నూతన బ్యారెక్ ల ప్రారంభం





**శుభ తెలంగాణ :**సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లో నూతన బ్యారెక్ లను ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్., అడిషనల్ సీపీ (అడ్మిన్) అవినాష్ మహంతి, ఐపీఎస్., తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఏఆర్ సిబ్బంది సౌకర్యార్థం ఇదివరకు ఉన్న బ్యారెక్ లకు అనుబంధంగా అధునాతన సౌకర్యాలతో మూడు నూతన బ్యారెక్ లను సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో ప్రారంభించామన్నారు.

ఈ బ్యారెక్ లలో స్టోరేజ్ బెడ్స్, రిసెప్షన్, వ్యక్తిగత సెక్యూరిటీ లాకర్లు, కూలర్లు, డైనింగ్, వాష్ రూమ్స్ తదితర సౌకర్యాలు సీపీ వెంట.. సైబరాబాద్ అడిషనల్ సీపీ (అడ్మిన్) సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ శ్రీ నారాయణ్ నాయక్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ శ్రీ కల్మేశ్వర్ సింగన్వార్, ఐపీఎస్., డీసీపీ అడ్మిన్ శ్రీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ సందీప్, శంషాబాద్ డీసీపీ శ్రీ నారాయణ రెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ శ్రీ శబరీష్, ఐపీఎస్., డబ్ల్యూ అండ్ సి ఎస్ డబ్ల్యూ డీసీపీ నితిక పంత్, ఐపీఎస్., డీసీపీ సైబర్ క్రైమ్స్ శ్రీమతి రితి రాజ్, ఐపీఎస్., ఈ ఓ డబ్లు డీసీపీ శ్రీ ప్రసాద్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ శ్రీ జె. ఎస్.కె షమీర్, ఏడీసీపీ సి ఎస్ డబ్ల్యూ శ్రీనివాస్ చౌదరీ, ఏసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ శ్రీ ఇంద్రవర్ధన్, ఏసీపీ (హోమ్ గార్డ్స్) శ్రీ కృష్ణ, ఏసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ శ్రీ మట్టయ్య, ఆర్ఐ ఎస్టేట్ ఆఫీసర్ శ్రీ హిమకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని మాపక కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్.

**శుభ తెలంగాణ :** డోర్నకల్ పట్టణంలో అగ్ని మాపక, విపత్తు శాఖ కార్యాలయాని ఫైర్ ఇంజను ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్.. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ, ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని, బారీ అస్థి నష్టం జరుగుతున్నా సందర్భాలు చాలా ఉన్నాయి, డోర్నకల్,గార్ల, సీరోల్, మండలానికి ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంటుందని, ప్రమాదంలో మంటలు ఆర్పడానికి ఐదు నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను నివారిస్తుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వెంకన్న, డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, ఎంపీపీ బాలు నాయక్, జెడ్పిటిసి కమల రామనాథం, గొల చర్ల సత్తిరెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి,ఎస్ఎఫ్ఓ నాగేశ్వరరావు,ఎల్ఎఫ్ఓ లు చంద్రమౌళి,శ్రీనివాస్, ఫైర్ మేన్ లు రాజేష్,మహేష్ సిబ్బంది లు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, వార్డ్ కౌన్సిలర్ లు పోటు జనార్ధన్, పర్వీన్ సుల్తానా, కో ఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాయల శ్యాంసుందర్ మిర్చి తోట పీకిన అన్న.



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన రాయల జలంధర్, రాయల శ్యాంసుందర్ ఇద్దరు అన్నదమ్ములు వారికి గత కొన్ని రోజుల నుండి భూతగాదాలు ఉన్నాయని ఇటీవల కాలంలో ఈ విషయంపై స్థానిక గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ చేయడం జరిగిందని, అదేవిధంగా డోర్నకల్ సీఐ దగ్గర విషయాన్ని తెలియపరచగా ప్రస్తుతం పంటలు వేసుకుని ఉన్నారు కదా పూర్తి పరిష్కారం పంటలు అయిపోయినంక చూద్దామన్నారని బాధితుడు రాయల శ్యాంసుందర్ తెలిపారు. శుక్రవారం ఉదయం తిప్పరకుంట శివారు రాయల శ్యాంసుందర్ కు చెందిన వ్యవసాయ భూమిలో సుమారు నాలుగు గంటల మిర్చి తోట ను రాయల జలంధర్, మరి కొంతమంది పీకేసినారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వారి నుండి నష్టపరిహారం ఇప్పించగలరని బాధిత రైతు రాయల శ్యాంసుందర్ ఆవేదన వ్యక్తం చెందాడు.

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి



**శుభ తెలంగాణ :**కంపెనీలో పని చేస్తూ ప్రమాదవశాత్తు యువకుడు మరణించిన సంఘటన చౌటుప్పల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5న రాత్రి 9:30 గంటలకు మృతుడు అగు శివరాత్రి కృష్ణ(25) తండ్రి సాయిలు,వలిగొండ మండలం జంగారెడ్డి పల్లి గ్రామం వృత్తి రీత్యా చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ శివారులోని శ్రీ జయ ఫార్మా కంపెనీలో ఆపరేటర్ గా పనిచేస్తుండగా కెమికల్ రియాక్టర్లు సమస్య ఎదురైనప్పుడు రియాక్టర్ను తెరవగా ప్రమాదవశాత్తు అధిక మోతాదులో రసాయనిక వాయువులు విడుదల అవడంతో అట్టి వాయువులు పీల్చి మృతుడు అపస్మారక స్థితిలో పడిపోగా కంపెనీవారు గమనించి 108 అంబులెన్స్ ద్వారా ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ అదేరోజు రాత్రి 11:30 గంటలకు తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్లు చెక్ చేసి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించినట్లు తెలిపారు.మృతుడి భార్య శివరాత్రి సుష్మ స్వరాజ్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ దేవేందర్ తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com